RNI: TGTEL/25/A0237
MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237
MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి119 పేజీలు 04 సోమవారం13అక్టోబర్ 2025

# కారు కావాలా, బుల్డోజర్ కావాలా

మన సాక్షి గొంతుక డెస్క్ కేటీఆర్ మాట్లాడుతూ..జూబ్లీహిల్స్ ప్రజలు కారు కావాలా, బుల్డోజర్ కావాలా నిర్ణయించుకోవాలన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికతో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఒక గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.కాంగ్రెస్ గెలిస్తేనే అభివృద్ధి జరుగుతుందని చెప్తున్న కాంగ్రెస్ పార్టీ నేతలు, ప్రస్తుతం రాష్ట్రంలో రెండు సంవత్సరాలుగా అధికారంలో ఉన్నది ఎవరో చెప్పాలన్నారు. ఎన్నికల్లో బుద్ధి చెపితేనే కాంగ్రెస్ పార్టీకి సోయి వస్తదన్నారు.రెండు సంవత్సరాల్లో సంపాదించిన మొత్తం అవినీతి సొమ్మును జూబ్లీహిల్స్ లో ఖర్చుపెడతారు.. కాంగ్రెస్ పార్టీ ఓటుకు 10000 ఇస్తుందన్నారు. బీజేపీ పార్టీ తెలంగాణ రాష్ట్రానికి పనికిరాని పార్టీ అని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ బీజేపీలకు ఓటు వేస్తే మోరీలో వేసినట్లే అని ఫైర్ అయ్యారు. హైదరాబాద్ నగరం తిరిగి అభివృద్ధి గాడిన పడాలి అంటే కేసీఆర్ తిరిగి సీఎం కావాల్సిందే నంటూ స్పష్టం చేశారు. అది జూబ్లీహిల్స్ నుంచి మొదలు కావాల్సిందేనని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజలు జూబ్లీహిల్స్ లో ఓడిస్తే.. ఎన్నికల సమయంలో ఇచ్చిన మోసపూరిత హామీలపై కాంగ్రెస్ కు బుద్ధి వస్తుందన్నారు.






# బంద్ వాయిదా...

మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణలో బీసీ జేఏసీ సంఘాలు ఇచ్చిన బంద్ పిలుపు తాత్కాలికంగా వాయిదా పడింది. ఈ మేరకు అక్టోబర్ 18న బంద్ చేపట్టనున్నట్లు ఓ ప్రకటనను విడుదల చేశాయి.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంపై హైకోర్టు స్టే ఇచ్చింది. హైకోర్టు తీర్పుతో బీసీ సంఘాలు బంద్‌కు పిలుపునిచ్చాయి. వాస్తవానికి అక్టోబర్ 14న బీసీ సంఘాలు బంద్ చేపట్టాల్సి ఉంది. అయితే ఈ క్రమంలో బీసీ సంఘాలు ఆదివారం (అక్టోబర్ 12) సమావేశమయ్యాయి. ఈ భేటీలో బంద్‌ను తాత్కాలికంగా వాయిదా వేశాయి. ఈ నెల 18న చేపట్టాలని నిర్ణయించాయి.



# ఎస్సారెస్పీ కి దామోదర్ రెడ్డి పేరు

మన సాక్షి గొంతుక డెస్క్ నల్గొండ జిల్లాలో గోదావరి నీళ్లు ప్రవహిస్తున్నాయంటే దాని క్రెడిట్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి దేనని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.ఎస్సారెస్పీ-2 ప్రాజెక్టుకు ఆర్డీఆర్ (మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి) ఎస్సారెస్పీ 2గా నామకరణం చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. మాజీ మంత్రి పేరును ఎస్సారెస్పీ 2కు పెట్టాలని తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు 24 గంటల్లో జీవో జారీ చేస్తామన్నారు.




# మిథాలీరాజ్ అరుదైన గౌరవం

మన సాక్షి గొంతుక డెస్క్ భారత మహిళా క్రికెటర్లు మిథాలీరాజ్, రావి కల్పనలకు అరుదైన గౌరవం దక్కింది. ఏపీ ప్రభుత్వం విశాఖ స్టేడియం గ్యాలరీ స్టాండ్ కు మిథాలీ రాజ్ పేరును నామకరణం చేసింది. అలాగే విశాఖ స్టేడియం మూడో గేట్ కు రావి కల్పన పేరును పెట్టింది.



# ఆరోగ్యశ్రీని అనారోగ్యశ్రీగా మార్చారు


మన సాక్షి గొంతుక డెస్క్ ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రులతో మాట్లాడి పెండింగ్ బకాయిలు తక్షణం చెల్లించాలని మాజీ మంత్రి విడదల రజని డిమాండ్ చేశారు. తాడేపల్లి లోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక ఆరోగ్యశ్రీని అనారోగ్యశ్రీగా మార్చేశారని, పేదలకు నాణ్యమైన ఉచిత వైద్యం అందని ద్రాక్షగా మారిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# నేడే ఉప ఎన్నికకు నోటిఫికేషన్

- షేక్‌పేట ఎమ్మార్వో కార్యాలయంలో ఏర్పాట్లు
- 22న నామినేషన్ల పరిశీలన, 24న ఉప సంహారణ
- వచ్చే నెల 11న పోలింగ్, 14న కౌంటింగ్
- 21వరకు నామినేషన్ల స్వీకరణ




# రిజర్వేషన్లపై సుప్రీంకోర్టుకు వెళ్తాం



మన సాక్షి గొంతుక డెస్క్ యూపీఏ హయంలో చారిత్రాత్మక చట్టాలు అమల్లోకి వచ్చాయని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై సుప్రీంకోర్టుకు వెళ్లనున్నట్లు తెలిపారు. బీజేపీ బీసీ వ్యతిరేక పార్టీ అన్నారు. బీజేపీకి బీఆర్ఎస్ తోడైంది అంటూ విమర్శలు చేశారు ఢిల్లీకి వెళ్తామని, సుప్రీం తలుపు తడుతామని చెప్పారు.





## పోలియోను నిర్మూలిద్దాం: చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి)
పోలియోను నిర్మూలిద్దాం అని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. శంకర్‌పల్లి పట్టణంలో ఆదివారం వైద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పల్స్ పోలియో చుక్కల కార్యమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై, చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చిన్నారుల్లో పోలియో వ్యాధి నివారణకు ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు కచ్చితంగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గోవిందమ్మ గోపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ కాశెట్టి మోహన్, మెడికల్ ఆఫీసర్ డా. రేవతి రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మండల, మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు, వైద్య సిబ్బంది ఉన్నారు.






## విద్యార్థి దశ జీవిత జ్ఞాపకాలు మరపురానివి..

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్‌మధిర పట్టణంలోని రెడ్డి గార్డెన్లో ఘనంగా ప్రభుత్వం డిగ్రీ కళాశాల 1989వ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో విద్యార్థి దశ ఎంతో ప్రాముఖ్యత కూడుకున్నదని ఆనాటి జ్ఞాపకాలను ప్రతి ఒక్కరు నేడు నెమర వేసుకుంటూ ఆ తీపి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ జీవిత ప్రయాణాన్ని కొనసాగిస్తూ ఉంటారని ప్రతి ఒక్కరి జీవితంలో విద్యార్థి దశ ఎంతో ముఖ్యమైనదని మల్లు నందిని విక్రమార్క అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావు మరియు 1989వ ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి మండలంలోని కుక్కల గూడూరు గ్రామాన్ని సందర్శించారు.



మన సాక్షి గొంతుక గోదావరిఖని గ్రామంలో ఏర్పాటు చేసిన వారాంతపు సంతలో ప్రజలతో కలిసి తిరుగుతూ, వారితో ముచ్చటించారు. చిన్న వ్యాపారులు, మహిళలు, యువతతో ఆప్యాయంగా మాట్లాడారు. ప్రజల సమస్యలు, అవసరాలు గురించి అడిగి తెలుసుకుంటూ, వారిని ప్రోత్సహించారు.సంతలోని స్థానిక ఉత్పత్తులను పరిశీలించి, గ్రామ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలంటే స్థానిక వస్తువులను కొనుగోలు చేయడం చాలా ముఖ్యమని ప్రజలకు సూచించారు.ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ మాట్లాడుతూ గ్రామ సంతలు మన సంస్కృతి, పరంపరల ప్రతిబింబం. ప్రజలతో నేరుగా కలసి మాట్లాడటం, .వారి జీవన విధానం తెలుసుకోవడం నాకు చాలా ఆనందంగా ఉంటుంది. రాజ్ ఠాకూర్  ప్రతి గ్రామం అభివృద్ధి చెందేలా నిరంతరం కృషి చేస్తున్నారు" అని తెలిపారు.గ్రామ ప్రజలు మనాలి ఠాకూర్  ఆత్మీయంగా ఆహ్వానించి, తమ సమస్యలు తెలియజేశారు. మనాలి ఠాకూర్  వాటిని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

## బీజేపీ అక్రమాలను ప్రజల్లోకి తీసుకెళదాం



మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్‌మధిర పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్తా డివిజన్ అధ్యక్షుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో మాట్లాడుతూ ఏఐసీసీ,టీపీసీసీ ఆదేశాల మేరకు కేంద్ర ఎన్నికల సంఘం,మోదీ- బీజేపీ ప్రభుత్వ చీకటి ఒప్పందాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలి.ఓట్ల చోరీ అంశంపై ప్రజలకు అవగాహన కల్పించి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టాలి,ఓట్ చోర్ గద్దె చోడ్ ఉద్యమ పిలుపుల భాగంగా ఏఐసీసీ ఆదేశాలకు అనుగుణంగా ప్రతి డివిజన్ లో వంద సంతకాలకు పైగా సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టాలి అని అన్నారు.ఒక వ్యక్తికి ఒకే ఓటు అనేది రాజ్యాంగమూల స్ఫూర్తి ఈ స్ఫూర్తిని తుంగలో తొక్కేలా బీజేపీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోంది అని స్వయం ప్రతిపత్తి కలిగిన ఎన్నికల సంఘం మోదీ-బీజేపీ చేతిలో మరబొమ్మగా మారింది.బీహార్ సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఓటర్ల జాబితాలో జరిగిన అవకతవకతలను రాహుల్ గాంధీ ఆదేశల మేరకు మనమంతా ప్రజలకు వివరించాలి.ప్రతి ఎన్నికలోనూ బీజేపీ ఓటర్ల జాబితా మార్చేసి గెలుస్తోంది.కేసీఆర్ ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతిని ప్రజలకు ఎప్పటికప్పుడు వివరించాలి.ప్రజాప్రభుత్వ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయికి వెళ్లి ప్రజలకు వివరంగా చెప్పాలి అన్నారు.ఈ సమావేశంలో డివిజన్ కమిటీ అధ్యక్షులు బాణావత్ వెంకటరమణ నాయక్,తలుపుల వెంకటేశ్వర్లు,షేక్ జహంగీర్, బోల్లెద్దు రాజేంద్ర,మాగం ప్రసాద్, షేక్ రబ్బాని,కోట నాగరాజు,  బండారి నరసింహారావు, నాగబోయిన రామారావు,దోర్నాల నాగ మురళి,దోర్నాల సునీల్, సువర్ణ కంటి రామకృష్ణ,గద్దల విజయ్,షేక్ బాజీ,మైలవరపు చక్రి,మోదుగు బాబు తదితరులు పాల్గొన్నారు.

## సహచరుడి కూతురు వివాహానికి ఓ.సి.పి.1 డ్రాగ్ లైన్ ఉద్యోగుల ఆర్థికసహాయం



మన సాక్షి గొంతుక గోదావరిఖనిగోదావరిఖని: తమతో 35 సంవత్సరాలు పాటు పనిచేసి స్వర్గస్తులైన జహీద్ కూతురు వివాహం సందర్భంగా, ఓసిపి-1 డ్రాగ్ లైన్ ఉద్యోగులందరూ కలసి మానవతా భావంతో ముందుకు వచ్చారు. మొత్తం రూ.65,500 సహాయాన్ని సమకూర్చి, తమ ప్రతినిధులు మాజీ డీజీఎం కొత్త కిషన్ గారు, ఆపరేటర్ చంద్రపాల్ గారి చేతుల మీదుగా ఆదివారం గోదావరిఖని అశోకనగర్ లోని వారి గృహంలో స్వర్గీయ జహీద్  కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ ం "తమతో కలిసి పనిచేసిన సహచరుడి కుటుంబం పట్ల మన బాధ్యతగా భావించి, అందరం సమిష్టిగా నిర్ణయించి ఈ సహాయ కార్యక్రమాన్ని చేపట్టాం. దీనికి సహకరించిన ప్రతి ఒక్క డ్రాగ్ లైన్ సభ్యునికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం" అని తెలిపారు.కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ం "తమను గుర్తు పెట్టుకుని పెద్దమనసుతో సహాయం అందించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు" తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ డ్రాగ్ లైన్ ఆపరేటర్ రామ్మోహన్, కుటుంబ సభ్యులు ఇజాజ్, అమేనా, ఖయ్యుమ్, జెబా తబస్సుమ్ లు పాల్గొన్నారు.

## సామజిక న్యాయానికి పెద్ద పీట వేస్తున్న కాంగ్రెస్

### బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు బిసిలపై కపట ప్రేమ  ఎమ్మెల్యే కడియం శ్రీహరి



స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 12, (మనసాక్షి గొంతుక):సామజిక న్యాయానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఆదివారం డివిజన్ కేంద్రంలో ఏర్పాటుచేసిన సంగతన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో ఏఐసిసి పరిశీలకులు దేబాసిస్ పట్నాయక్, టీపిసిసి పరిశీలకులు షాద్ నగర్ ఎమ్మెల్యే శంకరయ్య, ఎండి అవేజ్, శ్రీకాంత్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఏఐసిసి, పిసిసి పరిశీలకులు, ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ బిసిలపైన బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలు కపట ప్రేమను ప్రదర్శిస్తున్నాయని ఆరోపించారు. తెలంగాణ బీజేపీ మంత్రులు, ఎంపీలు బిసి రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నామని ఎందుకు ప్రకటించడం లేదని ప్రశ్నించారు. బిసి రిజర్వేషన్లకు వ్యతిరేకం అని ప్రకటించే ధైర్యం ఏ పార్టీకి అయినా ఉందా అని అన్నారు. బిసిలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేసే రోజు ఖచ్చితంగా వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. విప్లవాత్మక నిర్ణయాలు, విప్లవ ఉద్యమాలు విజయం సాధించడంలో ఆలస్యం అయినా చివరికి తప్పక విజయం సాధిస్తాయని అన్నారు. విప్లవ ఉద్యమాలకు పేటెంట్ వచ్చినట్లుగా బిసి రిజర్వేషన్ ల పేటెంట్ సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో అభివృద్ధికి ప్రతిపక్ష పార్టీలు సహకరించడం లేదని అభివృద్ధిలో ఆడుగడుగునా అడ్డుకాలు వేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ ఏర్పడిన నాటి నుండి తెలంగాణ అభివృద్ధికి మోడీ ప్రభుత్వం ఒక్క రూపాయి కేటాయించలేదని అన్నారు. అసలు తెలంగాణ ఏర్పడడమే బిజెపికి ఇష్టం లేదని, తల్లిని చంపి బిడ్డను బతికించారు అని మోడీ చేసినా వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక 10ఏళ్ళు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ తెలంగాణ వనరులను దోచుకుందని విమర్శించారు. విచ్చలవిడిగా భూ కబ్జాలు, అవినీతికి పాల్పడి వేల కోట్ల ఆస్తులు కూడబెట్టుకున్నారని ధ్వజమెత్తారు. కేసీఆర్ కుంగిపోయిన కాళేశ్వరం కట్టారని, పిసి ఘోష్ కమిషన్ కేసీఆర్, హరీష్ రావులను దోషులుగా నిలబెట్టిందని అన్నారు  కేటీఆర్ ఈ కార్ రేస్ కేసు, కవిత మద్యం కుంబకోణంలో జైలుకు వెళ్లి వచ్చారని తెలిపారు. వాళ్ళు చేసిన పాపాలకు కేసుల చుట్ట, కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని ఏద్దేవా చేశారు. ఇప్పుడు దొంగే దొంగ అన్నట్లుగా బిఆర్ఎస్ వ్యవహరించడం, కాంగ్రెస్ ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేయడం హాస్యాస్పదమని అన్నారు. దేశానికే ఆదర్శంగా తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిలుస్తున్నాయని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రభుత్వంపై జరుగుతున్న దాడిని ప్రతీ ఒక్క కాంగ్రెస్ కార్యకర్త ఖండించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి పరిశీలకులు దేబాసిస్ పట్నాయక్, టిపిసిసి పరిశీలకులు షాద్ నగర్ ఎమ్మెల్యే శంకరయ్య, ఎండి అవేజ్, శ్రీకాంత్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, జూలుకుంట్ల లావణ్యశిరీష్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, పీఏసీఎస్ చైర్మన్లు, సమన్వయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



### నూతన ఎస్సై శ్రీధర్ మర్యాదపూర్వకంగా కలిసిన

## టిఆర్ఎస్ నాయకులు

మన సాక్షి గొంతుక గోదావరిఖని పాలకుర్తి మండలంలోని బసంత్ నగర్ పోలీస్ స్టేషన్ కు వచ్చిన నూతన ఎస్సై శ్రీధర్ పాలకుర్తి మండలం లోని బిఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించి స్వాగత శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బండారి కిరణ్, కన్నాల మాజీ ఎంపిటిసి ఎం ఏ అతీక్, రానాపూర్ మాజీ సర్పంచ్ ఆడెపు శ్రీనివాస్, కన్నాల గ్రామ శాఖ అధ్యక్షుడు ఖాదర్ పాషా, నాయకులు చందుపట్ల మధు కుమార్, మేకల వెంకటస్వామి పాల్గొన్నారు.

# ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ స్మరణం



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం అక్టోబర్ 12 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)గొల్లపెల్లి మండల కేంద్రంలో ఆదివారం ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, హైదరాబాద్ కార్యవర్గ సభ్యుడు, డిక్కి జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో డా.బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి శ్రీ.ఆవుల సత్యం, మాజీ వైస్ ఎంపీపీ గొల్లపెల్లి మండల%శీ% పూల మాల వేసి నివాళ్లు అర్పించి సేవలను స్మరించారు. అంబేద్కర్ దేశానికి అందించిన అమూల్యమైన సేవలు, సమానత్వం,న్యాయం సామాజిక సంస్కరణలో వారి ఆలోచనలు,ఆశయాలను, ఆదర్శల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందటంతో పాటు స్మరించుకోవాలని కార్యక్రమం ప్రతి ఆదివారం జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నామని నల్ల శ్యామ్ తెలిపారు.అంబేద్కర్ కీర్తిని ప్రతి భారత పౌరుడు స్మరించుకోవాలని మండల కేంద్రంలోను ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి శ్రీ. ఆవుల సత్యం మాట్లాడుతూ.... దేశానికి అంబేద్కర్ ఒక దిక్సూచి అని కొనియాడారు. తమ మత విశ్వాసల కొలది దేవాలయాలకు, ప్రార్ధన మందిరాలకు వెళ్తారు. అలానే అంబేద్కర్ స్మరణ కార్యక్రమం కొరకు రావాలని పిలునిచ్చారు. ఈరోజు ఈరోజు కార్యక్రమం నిర్వహించుకోవడానికి అంబేద్కర్ పొందుపరిచిన భావప్రకటన హక్కు ద్వారా సాధ్యమైందన్నారు. మహనీయుడు ఏ ఒక్క కులానికో, మతానికో, ప్రాంతానికో పరిమితమైన వారు కాదని అంబేద్కర్ అందరివాడని అన్నారు. ఈ కార్యక్రమం మండల కేంద్రంలో ప్రారంభించిన నల్ల శ్యామ్ కి అభినందనలు తెలిపారు. హాజరైన బహుజనులందరికి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమ%శీ%లో అంబేద్కర్ సంఘ%శీ% అధ్యక్షులు చెవులమద్ది సంతోష్, బాబు జగ్జీవన్ రామ్ సంఘ అధ్యక్షులు జెరూపోతుల కొమురయ్య,అడ్వాకెట్ చిర్ర దిలీప్,కొంద్ర తిరుపతి అధ్యాపకులు,చెవులమాద్ది గంగాధర్, నర్సయ్య,నరేందర్, శ్రీనివాస్, చంద్రయ్య, గంగాధర మధుసూదన్,దావుల రాకేష్ కుమార్,మద్దూరి నవీన్,గొర్రె జాకబ్, కడమండ వెంకటి, రాజేష్,శ అంబేద్కర్ వాదులు పాల్గొన్నారు.

### దుర్గా నగర్"లే ఔట్"కాలనీ అసోసియేషన్ "

## అధ్యక్షుడిగా పందిళ్ళ బుచ్చిరెడ్డి"



మన సాక్షి గొంతుక గోదావరిఖనిగోదావరిఖని పారిశ్రామిక ప్రాంతానికి " బంజారా హిల్స్ గా పిలవబడే "ఖనీ"దుర్గా నగర్ లేఅవుట్ కాలనీ అసోసియేషన్ అధ్యక్ష పదవి ఎన్నికల రసవత్తరంగా జరిగాయి 143 మంది ఓటర్లు ఉండగా 126 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు అధ్యక్షుడిగా పందిళ్ళ బుచ్చిరెడ్డి కి 70 ఓట్లు సాధించి విజయం పొందారు సమీప అభ్యర్థి తూముల రాజేశ్వరరావుకు,56 ఓట్లు రాగా ఈ ఎన్నికలు కార్యనిర్వాహకులుగా మోసం శ్రీనివాస్, చేలుకలపల్లి ర్యనిర్వాహకులుగా మోసం తిరుపతి, కొల్లూరి విజెందర్, నాగేశ్వరరావు, నాగేశ్వరరావు,పోకల ఆంజనేయులు,వ్యవహరించారు... గెలిచిన అభ్యర్థి రెండు సంవత్సరాల కాలం అధ్యక్షునిగా పదవిలో ఉంటారు.. బుచ్చిరెడ్డి మాట్లాడుతూ రెండవసారి అధ్యక్షునిగా అధిక మెజార్టీతో గెలిపించినందుకు కాలనీవాసులందరికీ కృతజ్ఞతలు తెలిపారు కాలనీ అభివృద్ధి కొరకు తనవంతు కృషి చేస్తానని అన్నారు.. అలాగే బుచ్చిరెడ్డి విజేతగా నిలిపిన ఓటర్లకు బాలసాని పద్మ స్వామి గౌడ్, మంతెన సంపత్, తదితరులు కృతజ్ఞతలు తెలుపడం జరిగింది...

### బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ

# పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిరసన



మన సాక్షి గొంతుక న్యూస్: మంచిర్యాల మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తాలో మంచిర్యాల జిల్లా శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ నిరసన తెలియజేశారు ఈ సందర్భంగా పద్మశాలి సంఘం నాయకులు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు గడుస్తున్నా కూడా మెజార్టీ సంఖ్యాలైన అయినా బీసీలకు దక్కాల్సిన హక్కులు , రాజ్యాధికారంలో వాటా రాకుండా పోవడం వల్ల బీసీలు వెనుకబాటుకు గురవుతున్నారని ఈ రాష్ట్రంలో అనేక రకాలైన బీసీ ఉద్యమాల ఫలితంగా కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బీసీ ప్రజలందరికీ హామీ ఇచ్చిన మేరకు ఈ రాష్ట్రంలోని బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో 9 ను తీసుకురావడం జరిగినది ఆ మేరకు స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు కల్పిస్తూ ముందుకు పోతున్న తరుణంలో అగ్రవర్ణాలైనా రెడ్డి జాగృతి పేరుతో బీసీలకు రిజర్వేషన్ల కల్పిస్తు ఇచ్చిన జీవోకు వ్యతిరేకంగా హైకోర్టుకు వెళ్లడం జరిగిందని నిన్న హైకోర్టులో బీసీలకు ఇచ్చిన రిజర్వేషన్లు ఆపుతూ స్థానిక సంస్థల ఎన్నికలను కూడా ఆపడం జరిగిందని ఈ తీర్పు పట్ల మెజార్టీ బీసీ ప్రజల మనోభావాలకు వ్యతిరేకంగా కోర్టు తీర్పు ఉన్నదని ఈ రాష్ట్రంలో కాంగ్రెస్, టీఆర్ఎస్, బిజెపి , పార్టీలు బీసీ వ్యతిరేక నిర్ణయాలు తీసుకోవడంలో ఒక్క తాను ముక్కలేనని నిరూపించుకున్నారు , దేశవ్యాప్తంగా 10% కూడా లేని అగ్రవర్ణాలకు ఈడబ్ల్యుసి రిజర్వేషన్ల పేరుతో అన్ని రంగాలలో అభివృద్ధి చెందిన వారికి 10 శాతం రిజర్వేషన్లు కల్పించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 55 నుండి 60 శాతంగా ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కూడా వ్యతిరేకించడం బాధాకరమైన విషయము. ఇకనైనా బీసీలకు దక్కాల్సిన 42 శాతం రిజర్వేషన్ల కోసం తమిళనాడు రాష్ట్రం లో మాదిరిగానే రాజ్యాంగం లోని ఆర్టికల్ 9 వ షెడ్యూల్ లో పొందు పరిచి పార్లమెంట్ లో బిల్ ఆమోదం పొందే విధంగా రాష్ట్రం లో అన్ని రాజకీయ పార్టీలు కృషి చేసి 42 శాతం బీసీ రిజర్వేషన్ల కు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పై రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు ఒత్తిడి తేవాలని ఈ సందర్భంగా కోరరు బీసీ రిజర్వేషన్ల పట్ల స్థానుకూలంగా లేని రాజకీయ పార్టీలను రాబోయే అన్ని ఎన్నికలలో మా ఓట్లు మేమే వేసుకొని అగ్రవర్ణాల రాజకీయ పార్టీలకు బుద్ధి చెబుతాం అని పేర్కొన్నారు. తెలంగాణ జాతిపిత స్వాతంత్ర సమరయోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తితో బీసీలకు దక్కల్సిన 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం బీసీ సంఘాలతో పాటు పద్మశాలీలు కూడా పోరాటలు చేయాలని ఈ సందర్భంగా కోరరు ఈ కార్యక్రమంలో శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ , తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక అధ్యక్షుడు మరియు బీసీ సంఘాల నాయకులు గజెల్లి వెంకటయ్య, సంఘం నాయకులు చెలిమెల అంజయ్య, అంకం సతీష్, జే శ్రీనివాస్, చంద్రగిరి చంద్రమౌళి, కే బిక్షపతి, రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# నిండు జీవితానికి రెండు చుక్కలు...!



(మనసాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 12:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో.. టిఎస్ఎస్ఓరాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిక్కిరి శ్రీకాంత్ మాట్లాడుతూ.. బావి భారత పౌరులుగా తీర్చిదిద్దేందుకు,



పోలియో రైత సమాజాన్ని నిర్మించేందుకు చిన్న పిల్లల తల్లిదండ్రులు విధిగా పోలియో చుక్కలు వేయించుకోవాలని కోరారు పెద్దపులి నాగారం గ్రామంలో..అంగన్వాడీ సెంటర్ (1) టీచర్ శ్యామల అంగన్వాడి సెంటర్ (2) లలో పెద్ద ఎత్తున పల్స్ పోలియో చుక్కలు వేయడం జరిగింది అదేవిధంగా నందిపల్లి గ్రామం మరియు పడమటి తండా గ్రామం ఏనుగు చెరువు తండా తీగలకుండా తండా లలో ముఖ్యంగా.. పెద్దపులి నాగారం పల్లె దావకాన డాక్టర్ సౌమ్య ఇంటింటికి తిరిగి పల్స్ పోలియో చుక్కలను వేయడం జరిగింది చుట్టుపక్కల లో ఉన్నటువంటి.. ఇటుక బట్టీలలో పనులు చేసుకునే పిల్లలకు సైతం.. పోలియో చుక్కలు వేయడం జరిగింది.. ఈ యొక్క కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, ప్రత్యేక శ్రద్ధ వహించి చిన్నపిల్లలకి.. ఉదయం నుంచి సాయంత్రం ఐదు గంటల 30 నిమిషాల వరకు పోలియో చుక్కలు వేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో.. చిన్నారుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని.. కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది

## ఘనంగా వివాహ వేడుక





మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్చింతకాని మండలం సీతంపేట గ్రామానికి చెందిన ఆళ్ల మురహరి-సాయమ్మల మనవరాలు పెళ్ళి ఖమ్మం సప్తపది ఫంక్షన్ హాల్ నందు ఘనంగా నిర్వహించారు.వివాహ కార్యక్రమానికి పలు రాజకీయ పార్టీల నేతలు,పెద్దలు హాజరై నూతన వధూవరులు సునీత-గోపీనాదులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మత్కేపల్లి మార్కెట్ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య,మాజీ సర్పంచులు ఆళ్లరవీంద్ర,నారపోగుకొండలరావు ,గ్రామ పెద్దలు సామినేని బాబురావు,ఆళ్ల పానకాలు, కాటమనేని పుల్లయ్య,నన్నకరాము,ఆలస్యంశంకర్,నెల్లూరిరమేష్,కొమ్మినేనివెంకటేశ్వర రావు ,శంకర్,ఆళ్లమాధవరావు,నన్నక అప్పారావు,అంబటి శరత్, బయన్న బాబురావు,ఆళ్ల అజయ్ కుమార్,బయన్న నారాయణ, బయనకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా కబడ్డీ విజేతలు: నిశిత క్యాంపస్ విద్యార్థులు

## రాష్ట్ర స్థాయికి ఎంపిక





(మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 12:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలకి చెందిన విద్యార్థులు.. హాయతనగర్లో 8/10/2025 న జరిగిన ఎస్ జి ఎఫ్ ఐ జిల్లా స్థాయి అండర్-19 బాలుర కబడ్డీ పోటీల్లో,కందుకూరు నిశిత క్యాంపస్ ఎం జె పి టి బిసి డబ్ల్యూ ఆర్ జే ఆర్ కళాశాల విద్యార్థులు పి. శ్రీనాథ్ మరియు డి. కార్తిక్ రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు.కళాశాల ప్రిన్సిపాల్ దీప, పిడిగణేష్,పిఈటీ హనుమంత్ మరియు స్టాఫ్ సభ్యులు విద్యార్థులను అభినందించి,రాష్ట్ర స్థాయిలో కూడా ఉత్తమ ప్రదర్శన కనబరచి ఎం జె పి టి బిసి డబ్ల్యూ ఆర్ జే ఆర్ కళాశాలకు మంచి పేరు తెచ్చేలా కోరారు

మన సాక్షి
గొంతుక
సోమవారం13అక్టోబర్ 2025



**రత్లవత్ టిక్లి కుటుంబానీ పరామర్శించిన**

# డా. తీగల అనిత రెడ్డి

(మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 12:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని కేసి తండాలో.. మాజీ జిల్లా పరిషత్ చైర్పర్సన్ డా.తీగల అనిత రెడ్డి మాట్లాడుతూ..కె.సి.తండా నివాసి కాంగ్రెస్ మాజీ వార్డ్ మెంబర్ రత్లవత్ టిక్లి మరణంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.అలాగే గంగారం తండా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మునవత్ రవి తల్లి మునవత్ ద్రోణి మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి,కాంగ్రెస్ పార్టీ మీకు అండగా ఉంటుంది అని మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆవుల యాదయ్య,ఆద్యనాయక్,రాజు నాయక్,పాండు నాయక్,అల్లే కుమార్ తదితరులు పాల్గొన్నారు.



**అమీర్‌పేట్ ప్రభుత్వ ఆసుపత్రిలో పల్స్ పోలియో**

# కార్యక్రమం ప్రారంభం.

(మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 12:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వర్ మండల కేంద్రంలోని అమీర్‌పేట్ గ్రామ ప్రభుత్వ ఆసుపత్రిలో పల్స్ పోలియో వ్యాక్సినేషన్ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.గ్రామ పెద్దలు పిల్లలకు పోలియో చుక్కలు వేయగా,ఈ కార్యక్రమంలో హైదాబాద్ రాజేందర్,గ్రామ శాఖ అధ్యక్షులు,మాజీ వార్డ్ మెంబర్‌లు,ఇంద్రమ్మ కమిటీ సభ్యుడు కడల భాస్కర్,మాజీ వార్డ్ మెంబర్ సాంబ మల్లేష్,మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు ఎర్ర నవీన్ కుమార్,యూత్ కాంగ్రెస్ నాయకుడు గల్లా అనిల్ కుమార్,అలాగే ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



**మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించిన కాంగ్రెస్ జిల్లా**

# నాయకులు బెల్లం శ్రీనివాస్

తిరుమలాయపాలెం అక్టోబర్ 13 //మన సాక్షి గొంతుక న్యూస్// కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి దశదినకర్మ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ జిల్లా నాయకులు బెల్లం శ్రీనివాస్ మాజీ ఎంపిపి కొప్పుల అశోక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు తాళ్లూరి హనుమంతరావు ఈ కార్యక్రమంలో షేక్.కరీం కాంగ్రెస్ మండల్ నాయకులు జోగులపాడు మాజీ సర్పంచ్ నల్లబెల్లి లింగన్న సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్(ప్రజాపంథా) అభ్యర్థులను గెలిపించండి.

## కేంద్ర కమిటీ సహాయ కార్యదర్శి. తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు పిలుపు



తిరుమలాయపాలెం అక్టోబర్ 13 //మన సాక్షి గొంతుక న్యూస్//తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ అభ్యర్థులు గెలిపించి తమ సత్తా చాటి ప్రజల సమస్యల పరిష్కారమే ఎజెండాగా పనిచేయాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్( ప్రజాపంథా) కేంద్ర కమిటీ సహాయ కార్యదర్శి. తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు పిలుపునిచ్చారు . ఆదివారం నాడు మండల పరిధిలోని తెట్టెలపాడు, దమ్మాయిగూడెం ఎంపీటీసీ పరిధి ఎన్నికల జనరల్ బాడీ తెట్టెలపాడు గ్రామం పార్టీ కార్యదర్శి అంగడి నరేందర్ అధ్యక్షతన జరిగిన ఎన్నికల సన్నాహక జనరల్ బాడీ సమావేశంలో పోటు రంగారావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు .పాలక పార్టీలు డబ్బు ,కులం ,మతం ప్రాధిపదికన ఎన్నికలలో పోటీ చేయాలని చూస్తున్నాయని వాటిని ఎదుర్కోవాలంటే ప్రజల సమస్యలే ప్రధానంగా ఎంచుకొని మాస్ లైన్ ముందుకు వెళ్లాలని కోరారు .పార్టీ ప్రతిష్టను కాపాడుతూ పార్టీ ఔన్నత్యాన్ని రక్షించుకోవాల్సిన అవసరం కార్యకర్తలపై ఉందన్నారు .పదవులపై వ్యామోహం కాకుండా ప్రజలకు సేవ చేయాలని లక్ష్యంతో ముందుకు వెళితే ప్రజల మద్దతు మాస్ లైన్ (ప్రజాపంథా) పార్టీకి ఉంటుందన్నారు .ఎన్నికల్లో ప్రధానంగా ప్రజల సమస్యలను ఎజెండాగా పేర్కొంటూ ముందుగా వెళ్లాలని కోరారు .రానున్న ఎన్నికల్లో మాస్ లైన్ ప్రధాన పాత్ర పోషించాలని రంగారావు కోరారు గ్రామపంచాయతీలకి పాలక పార్టీలు నిధులు విధులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేయడం వలన గ్రామ ప్రజలు అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.స్థానిక సంస్థలకు సకాలంలో ఎన్నికలు నిర్వహించకపోవడం వలన ప్రజా పరిపాలన మందగించిందన్నారు .ఫలితంగా గ్రామీణ ప్రజలు అనేక అవస్థలు గురయ్యారని తెలిపారు .గత పాలకుల నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా రేవంత్ రెడ్డిని గెలిపిస్తే అతను సైతం ప్రజా సంక్షేమాన్ని విస్మరించారని దుయ్యబట్టారు .కులం మతం వర్గం డబ్బు వ్యామోహాలకు దూరంగా మాస్ లైన్( ప్రజాపంథా) కార్యకర్తలు స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసి ప్రజల మద్దతును కూడగట్టుకోవాలని గెలవాలని రంగారావు కోరారు .పార్టీ పటిష్టతకు భంగం కలిగించకుండా నీతి నిజాయితీగా ప్రజల్లో నిలబడాలని తెలిపారు .మాస్ లైన్ పార్టీ తెలంగాణ వ్యాప్తంగా 90 గ్రామపంచాయతీలలో 50 ఎంపీటీసీలలో 20 జడ్పిటిసి స్థానాలకు పోటీ చేయాల నిర్ణయించిందన్నారు . గ్రామాలలో అభివృద్ధి జరగాలంటే మాస్ లైన్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని రంగారావు పిలుపినిచ్చారు . తెట్టెలపాడు మాజీ సర్పంచ్. సర్పంచుల సంఘం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి పుసులూరి నరేందర్ మాట్లాడుతూ మండలంలో మాస్ లైన్ కు ప్రత్యేక స్థానం గుర్తింపు ఉందని అన్నారు. మండలంలోని పిండిప్రోలు గ్రామంలో జూనియర్ కళాశాల. రప్పించడంలో, ప్రజా సమస్యలపై ఉద్యమించడంలోమాస్ లైన్ ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉందన్నారు .రిజర్వేషన్లు ఏ విధంగా ఉన్నప్పటికీ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని నరేందర్ అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మతం పేరుతో. ఫాసిజం పేరుతో. తప్పుడు పద్ధతులతో స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తున్న మతతత్వ. కులతత్వం బిజెపి . కాంగ్రెస్ . బిఆర్ఎస్ పార్టీలను ఓడించాలని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు గుర్రం అచ్చయ్య అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ( ఎంఎల్ )మాస్ లైన్( ప్రజాపంథా) సీనియర్ నాయకులు దమ్మాయిగూడెం మాజీ సర్పంచ్ కూసు అప్పారావు. పాలేరు డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య. మాజీ ఎంపీటీసీ సభ్యులు రేపాకుల శివలింగం. మాజీ ఎంపీటీసీ మల్లీ ది నాగేశ్వరరావు. మాజీ కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ కమ్మ కోమటి నాగేశ్వరరావు. తిమ్మిడి హనుమంతరావు. పార్టీ మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు. పుసులూరి గిరిబాబు. గొడుగు విజయ్. వెంకట అప్పారావు.మాజీ ఎంపీటీసీ సభ్యులు పమ్మి వెంకటేశ్వర్లు. మాజీ సర్పంచ్ సుంచు రాములు. సుంచు వెంకన్న. తుపాకుల నాగేశ్వరరావు. కుమ్మజాడ భారతమ్మ. చింతలపూడి శ్రీను.ఉన్నాం నరేష్. ఉన్నాం రామయ్య. తుపాకుల సైదులు. శేఖర్. బిల్లగిరి వెంకటేశ్వర్లు. పరికపల్లి మధు. బొమ్మగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# సోలిపురం గ్రామంలో నీటి కోసం కష్టాలు
# బి సమస్యలతో సతమవుతున్న ప్రజలు





తిరుమలాయపాలెం అక్టోబర్ 13 //మన సాక్షి గొంతుక న్యూస్//మండలంలోని సోలిపురం గ్రామపంచాయతీ సమస్యలతో అస్తవ్యస్తంగా మారిపోయింది. ఒకప్పుడు ప్రశాంతంగా పరిశుభ్రంగా ఉన్న ఈ గ్రామం ఇప్పుడు మంచినీటి కొరతతో మురుగు సమస్యలతో తల్ల డిల్లుతుంది. తండా ప్రాంతాల ప్రజలు ముఖ్యంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.గ్రామంలో మిషన్ భగీరథ మంచినీరు వచ్చిన తర్వాత స్థానికంగా ఉండే బోర్లు బావులను ఎండబెట్టినారు. పొరపాటున మిషన్ భగీర నీటి సరఫరా ఆగిపోతే వ్యవసాయ బావుల నుండి నీరు తీసుకొచ్చే పరిస్థితి ఏర్పడింది. కొంతమంది వ్యవసాయ బోర్ల వద్ద నుండి నీరు తెచ్చుకోవాల్సి వస్తుంది. ప్రతిరోజు నీటి కోసం బిందెలతో చుట్టూ తిరగటం ఒక భాగం అయిపోయింది. కనీసం చిన్నపిల్లలకు స్నానాలు చేయించడానికి కూడా మంచినీరు సౌకర్యం గా లేదని ఇక్కడి తండావాసులు వాపోతున్నారు పిక్యా తండా మంగలి తండా, అలావత్ తండా ఈ మూడు తండాలను కలుపుకొని సోలిపురం గ్రామపంచాయతీ గా ఏర్పరిచినారు. ముఖ్యంగా పీక్యా తండాలో పరిస్థితి మరి దారుణంగా ఉంది కనీస మంచి నీటి సౌకర్యాలు లేక ఇక్కడ తండావాసులు ఎదుర్కొంటున్నారు. పీక్యా తండాలో మురుగు సమస్యలు గ్రామంలో మరో తలనొప్పిగా మారాయి. ఎక్కడ మురుగు అక్కడ నిలిచిపోవడంతో దుర్వాసన వ్యాపించి ప్రజలు ఊపిరి పీల్చలేని పరిస్థితి నెలకొంది. చెత్త దుర్వాసన దోమల వల్ల ఆరోగ్య సమస్యలు పెరిగిపోతున్నాయని తండావాసులు చెబుతున్నారు.పంచాయతీ అధికారులు ఒకసారి వస్తామని చెబుతారు కానీ తిరిగి కనిపించరు ఎవరు పట్టించుకోవడం లేదు ఈ పరిస్థితి మూలంగా ప్రజలు నానా ఇబ్బందులు పడుతూ రోగాల బారిన పడుతున్నారని తండావాసులు గ్రామస్తులు వాపోతున్నారు. ఈ తండావాసులు ఇప్పుడు అధికారులు ఎప్పుడు వస్తారని మంచినీటి సౌకర్యాన్న ఎప్పుడు మెరుగుపరుస్తారని. లో ఉన్న మురుగును ఎప్పుడు శుభ్రం పరిష్కారం, ఎదురుచూస్తున్నారు. అలాగే గ్రామంలో మూలనపడి ఉన్న పాత బోర్లను బాగు చేయించి మంచినీటి సౌకర్యాన్ని మెరుగుపరస్తారని ఆశగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు తక్షణమే స్పందించి సోలిపురం గ్రామంలో నేడు ప్రభుత్వం దృష్టి సారించకపోతే రేపటి రోజుల్లో ప్రజా ఆరోగ్యం సంక్షోభం తలెత్తే అవకాశం ఉన్నందున ఆ గ్రామం పై దృష్టి సారించి, ఉన్న మురుగునుతొలగించి గ్రామంలో మంచినీటి సౌకర్యాన్ని మెరుగుపరిచి. మంగ్యా పాత తండాలో ట్రాన్స్ఫారం లేక ప్రజలు అవస్థలు పడుతున్నారని తక్షణమే విద్యుత్ ట్రాన్స్ఫారం ఏర్పాటు చేసి ఇది సౌకర్యం పునర్దించాలని గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తారని ఇక్కడ ప్రజలు ఆశిస్తున్నారు.

# మనఇంటి చుట్టూ పరిసరాలను.. శుభ్రంగా ఉంచుకుందాం. చిక్కిరి శ్రీకాంత్.



(మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 12:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో.. సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ మాట్లాడుతూ... శనివారం సాయంత్రం మూడు గంటల నుండి నాలుగు గంటల వరకు... కరెంటు స్తంభాలు వేసి.. అడ్డుగా ఉన్న చెట్లను కొట్టివేయడంతో.. ఎవరి ఇంటి ముందు వారే శుభ్రంగా ఉంచుకోవాలి అనే ఆలోచనతో.. పడిపోయిన కొమ్మలు అన్ని తీసి అక్కడ వేసినటువంటి స్తంభానికి మట్టి కరెక్టు వేయకపోవడంతో.. దానిని చూసి కరెంటు పోల్ కి చుట్టుగా.. మట్టి వేసి అక్కడ ఉన్న కొమ్మలు అన్ని తీసివేయడం జరిగింది.. ఇది గమనించిన... బిజెపి పార్టీ సీనియర్ నాయకులు.. రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి కుండే కుమార్.. కారులో వెళ్తూ ఫోటో తీసి.. పంపించడంతో ఆశ్చర్యానికి గురైన సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ ప్రతి ఒక్కరూ ఇదేవిధంగా చేసినట్లయితే.. పెద్దవారికి మరియు చిన్న పిల్లలకి వైరల్ ఫీవర్ లు రాకుండా అరికట్టొచ్చని తెలియజేస్తూ.. అయినప్పటికీ నా ఇంటికి దగ్గర లేకున్నా.. రోడ్డు అవతల రోడ్డు ఉన్నప్పటికీ.. ప్రత్యేక శ్రద్ధ తీసుకొని.. ఈ యొక్క కార్యక్రమం చేపట్టడం జరిగింది అని సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ తెలియజేశారు

# నవోదయ పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో డీఎస్పీగా ఎంపికైన శ్రీకాంత్ కు ఘన సన్మానం




మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:గుర్రంపోడు మండలం జిన్నాయి చింత గ్రామానికి చెందిన ముడుసు శ్రీకాంత్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన గ్రూప్ వన్ ఫలితాల్లో డి.ఎస్.పి గా ఎంపికైన సందర్భంగా ఆదివారం శ్రీకాంత్ చదువుకున్న గుర్రంపోడు మండల కేంద్రంలోని నవోదయ ఉన్నత పాఠశాల యాజమాన్యం 2004-05 పదవ తరగతి విద్యార్థినీ విద్యార్థుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నవోదయ ఉన్నత పాఠశాల ఆవరణలో శ్రీకాంత్ ను ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నవోదయ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ వద్దిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. శ్రీకాంత్ చిన్నప్పటినుండి ఎంతో పట్టుదలతో శ్రమించి డీఎస్పీగా ఎంపిక కావడం తమ పాఠశాలకు ఎంతో గర్వ కారణమని అన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ.. తాను సాధించిన ఈ గొప్ప విజయం వెనుక తన యొక్క ఉపాధ్యాయుల కృషి అమూల్యమైనదని తెలియజేశారు. తన విజయం తన అమ్మమ్మ కాశమ్మకు అంకితం చేస్తున్నానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నవోదయ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ వద్దిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,ఉపాధ్యాయులు వద్దిరెడ్డి నరసింహారెడ్డి,రావుల వెంకటనారాయణ గౌడ్,పన్నాల గోపాల్,సత్యం,జహంగీర్, శ్రీనివాస్,స్వప్న,నేహా,చంద్రమోహన్,పూర్వ విద్యార్థులు నారాయణ, రొండి ఏడుకొండలు,రవి,శ్రీధర్, కొండలు,శివ,వెంకటేష్,శ్రీనివాస్,ప్రకాష్,చంద్రకళ,హసీనా,హేమలత తదితరులు పాల్గొన్నారు.

# జల్ పల్లి ప్రభుత్వ పాఠశాలలో.. పల్స్ పోలియో చుక్కలు



(మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 12:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రంలోని.. జల్పల్లి మున్సిపల్ ప్రభుత్వ పాఠశాలల్లో ఐదు సంవత్సరాల లోపు చిన్నపిల్లలకి అంగన్వాడి ఆశ వర్కర్ల ఆధ్వర్యంలో పోలియో చుక్కలు వేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో జలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జాంగిర్ మరియు ఐఎన్టీయూసీ అధ్యక్షులు నవీన్ గౌడ్ ఎస్సీ డెప్టీ చైర్మన్ యంజల వినోద్ కుమార్ తదితర ముఖ్య నాయకులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# శంకర్‌పల్లిలో మిస్సయిన మాందాపూర్ వ్యక్తి



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): ఓ వ్యక్తి మిస్సయిన ఘటన శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండల మాందాపూర్ గ్రామానికి చెందిన గొల్ల వెంకటేశం (48) అక్టోబర్ 1న ఇంట్లో నుండి పారిపోయి శంకర్‌పల్లి మార్కెట్ కి వచ్చాడు. పుట్టుకతోనే ఇతనికి మాటలు రావు, చెవులు వినపడవు. చుట్టుపక్కల, బంధువుల ఇండ్లలో ఎంత వెతికినా కనిపించకపోవడంతో ఆదివారం పోలీస్ స్టేషన్ లో కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



# పేకాట కేంద్రంపై పోలీసుల మెరుపు దాడి పలువురి అరెస్ట్..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక అక్టోబర్ 12 హైదరాబాద్ కూకట్ పల్లి లోని హాస్టల్ లోని పెంట్ హౌస్ పై గత కొంతకాలంగా రహస్యంగా పేకాట కేంద్రం నడిపిస్తున్న నిర్వాహకులను విశ్వసనీయ సమాచారం మేరకు కూకట్ పల్లి పోలీసులు ఏడుగురిని మెరుపు దాడి చేసి అరెస్టు చేశారు. బాలానగర్ డిసిపి కె సురేష్ కుమార్ ఆదేశాల మేరకు ఎస్ హెచ్ ఓ సుబ్బారావు పర్యవేక్షణలో డిఐ కొండలరావు నేతృత్వంలో పోలీస్ బృందం ఈ ఆపరేషన్ నిర్వహించింది. నిందితుల నుండి 97,370 నగదు సెవెన్ స్మార్ట్ మొబైల్ ఫోన్లు ప్లేయింగ్ కార్డ్స్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు బాలనగర్ డిసిపి కే సురేష్ కుమార్ తెలిపారు.



# ఘోర రోడ్డు ప్రమాదం వ్యక్తి మృతి

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్చింతకాని మండలం నాగులవంచ పెట్రోల్ బంక్ సమీపంలో ఆగి ఉన్న లారీని ఢీకొన్న ద్విచక్ర వాహనంద్విచక్ర వాహనంపై ఉన్న బోనకల్ మండలం ముష్టికుంట్ల గ్రామానికి చెందిన తండ్రి బంధం లక్ష్మీనారాయణ కొడుకు అనిల్ లారీ యాక్సిడెంట్ కి గురయ్యారు. ఈ ప్రమాదంలో తండ్రి కొడుకులకు తీవ్ర గాయాలు తండ్రి పరిస్థితి విషమం.ఆ సమయంలో అటుగా వెళుతున్న చింతకాని పోలీసులు ఏఎస్ఐ లక్ష్మణ్ బ్లూ కోల్ట్ సిబ్బంది ఆధ్వర్యంలో క్షతగాత్రులను పోలీస్ వాహనంలో హుటాహుటిన ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తండ్రి లక్ష్మీనారాయణ ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో మృతిచెందగా కొడుకు అనీలు పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.





## నిండు ప్రాణానికి రెండు చుక్కలు..

# యాతం పవన్ కుమార్

(మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 12:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ నగర పంచాయతీ మామిడిపల్లి గ్రామంలో 11 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ యాతం పవన్ కుమార్ ఆధ్వర్యంలో పల్స్ పోలియో చుక్కలు వేయించడం జరిగింది తెలంగాణ వ్యాప్తంగా.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పల్స్ పోలియో చుక్కలను ప్రతి ఒక్కరూ వినియోగించుకొని.. పిల్లల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా.. పవన్ కుమార్ యాదవ్ విజ్ఞప్తి చేశారు



## అక్రమ ఇసుక తరలిస్తున్న

# ట్రాక్టర్లు సీజ్

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్గంధసిరి మున్నేటి నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న 3 ట్రాక్టర్లను ఎస్ ఐ వీరేందర్ తన సిబ్బందితో కలిసి పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి డ్రైవర్లు మరియు ఓనర్ల పైన వారిపై కేసు నమోదు చేసి ట్రాక్టర్లను సీజ్ చేశారు.ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్టపరంగా కేసులు నమోదు చేసి వాహనాలను కోర్టుకు అప్పుజెప్పడం జరుగు తుందని హెచ్చరించారు.

# ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని కలిసిన ఎలిమినేడు రైతులు



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:ఎలిమినేడు గ్రామంలో భూములు కోల్పోయిన రైతులందరు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ఎలిమినేడు గ్రామంలో ఎవరైతే గత ప్రభుత్వంలో భూములు కోల్పోయారో వారికి నేను ఇచ్చిన మాట ప్రకారం ప్లాట్లు ఇస్తానని, ఆదివారం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చెప్పారు. ముఖ్యమంత్రిని ఓపించి, కలెక్టర్ ఆఫీస్ కి వేలి సెప్టెంబర్ మొదటి వారంలో ఒపించడం జరిగిందని ఆయన అన్నారు.తొందరలో మీ గ్రామానికే అధికారులు వచ్చి మొదట్ట చేసిన ఎంజాయమెంట్ సర్వే ప్రకారం రికార్డ్ ప్రకారం నిజమైన రైతులను గుర్తించి వారికి మాత్రమే ప్లాట్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమలో కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ మంకల శేఖర్ రెడ్డి, పట్నం బీరప్ప, పసుల గోపాల్, అర్క బాలరాజు,పట్నం శివశంకర్, ఆర్కా సురేష్, కొట్టముల శ్రీశైలం, ఇక్కే మహేందర్, భిక్షపతి,పొగాకు స్వామి,గుంటి మహేందర్, చెన్నయ్య , బాలయ్య, మల్లయ్య ,శేఖర్ రెడ్డి, లక్ష్మయ్య , శివ గ్రామ శాఖ అధ్యక్షులు పిట్టల యాదగిరి రైతులు పాల్గొన్నారు.



## మృతి చెందిన స్నేహితుడు కుటుంబానికి 55వేల ఆర్థిక

# సహాయం అందజేత

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:అకాల మరణం చెందిన స్నేహితుడు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన తోటి స్నేహితులు.. వివరాలలోకి వెళితే.. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం పోల్కంపల్లి గ్రామానికి చెందిన కంబాలపల్లి శ్రీనివాస్ ఇటీవలే అనారోగ్యంతో ఆకాల మరణం చెందారు. కాగా 10వ తరగతి 2007 బ్యాచ్ కు చెందిన శ్రీనివాస్ స్నేహితులు, ఉపాధ్యాయులు కలిసి ఆదివారం సాయంత్రం శ్రీనివాస్ కుటుంబానికి రూ. 55000 వేల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శ్రీనివాస్ కుటుంబానికి వారి పిల్లల చదువుకు భవిష్యత్తులో ఎల్లపుడు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, 2007 బ్యాచ్ కు చెందిన విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ పొందిన ఇబ్రహీంపట్నం వాసులు

## -ఢిల్లీ, మ్యాజిక్ అండ్ ఆర్ట్స్ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ ప్రధానోత్సవం






మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:ఇబ్రహీంపట్నం వాసులకు అరుదైన గౌరవం వివిధ సామజిక సేవా, దైనందిక విభాగలలో విశిష్ట సేవాలాందించినందుకు ఆదిభట్ల మున్సిపల్ కు చెందిన పల్లె గోపాల్ గౌడ్, ఇబ్రహీంపట్నం మున్సిపల్ చెందిన జెలమోని రవీందర్, సూరమోని సత్యనారాయణ లకు మ్యాజిక్ అండ్ ఆర్ట్స్ యూనివర్సిటీ ఢిల్లీ నుండి డాక్టరేట్ బహూకరించింది. ఈ నేపథ్యంలో పలు సేవా కార్యక్రమాలు, దైనందిక కార్యక్రమాలు చేసిన పల్లె గోపాల్ గౌడ్ కు, గౌరవ డాక్టరేట్ యూనివర్సిటీ అందజేసింది, అనేక దేవాలయాల్లో ఆలయ అభివృద్ధిలో, ప్రజల కష్టనష్టాల్లో పాలుపంచుకుంటూ, ప్రజాసేవి పరమావధిక భావించి, గతంలో ఆదిభట్ల ఉపసర్పంచిగా, మున్సిపల్ కో ఆప్షన్ మెంబెర్ గా కొనసాగారు, నాటి టిడిపి నుండి ప్రస్తుత బీఆర్ఎస్ లో కూడా రాజకీయ ప్రావీణ్యం సంపాదించారు, అలాగే ఇబ్రహీంపట్నం మున్సిపల్ చెందిన జెలమోని రవీందర్ ముదిరాజ్, అనేకమంది క్యాన్సర్ రోగులకు ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా చేయూతను అందించారు, అనేక ప్రజా సమస్యలు,మత్స్య కార్మికుల సమస్యలపై పోరాడారు, కూడా పలు సేవా కార్యక్రమాలు చేస్తూ, కరోనా కష్టకాలంలో కూడా తనదైన శైలిలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ చైతన్యపరిచారు, అలాగే రాజకీయంలో కూడా గ్రామస్థాయి అధ్యక్షుడి నుండి రాష్ట్రస్థాయి నాయకుడిగా ఎదిగారు, గత 30 సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్నన పొందిన పల్లె గోపాల్ గౌడ్, జెలమోని రవీందర్ ల సేవలను గుర్తించి దేశ రాజధాని ఢిల్లీలో మ్యాజిక్ అండ్ ఆర్ట్స్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో గౌరవ డాక్టర్ అవార్డును యూనివర్సిటీ బృందం అందజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ డాక్టర్ అవార్డు ద్వారా మరింత బాధ్యతను పెంచారని పల్లె గోపాల్ గౌడ్,రవీందర్ తెలిపారు, దీంతో స్థానికంగా పల్లె గోపాల్ గౌడ్, రవీందర్ ల సన్నిహితులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు, అలాగే జర్నలిస్టుగా పనిచేస్తున్న సూరమోని సత్యనారాయణ కు డాక్టరేట్ అవార్డు ఢిల్లీలోని మ్యాజిక్ అండ్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయం ద్వారా విద్యాలయం బృందం అందజేశారు,పలు సేవ కార్యక్రమాల తో పాటు, ప్రజా సమస్యలపై పోరాటం, జర్నలిస్టు సమస్యలపై కూడా పోరాటం చేశారని, డాక్టరేట్ అవార్డు వరించింది, విద్యార్థి దశ నుండి ఏబీవీపీ కళాశాల అధ్యక్షుడిగా, తర్వాత యువజన సంఘాల సమితి జిల్లా నాయకుడిగా, 2008లో నెహ్రూ యువ కేంద్ర సమక్షంలో కేంద్ర ప్రభుత్వం జిల్లా ఉత్తమ యువజన సంఘం అధ్యక్షుడిగా అవార్డులను అప్పటి మంత్రి నేటి స్పీకర్ వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు, 2001 లో స్ఫూర్తి యూత్ అసోసియేషన్ స్థాపించి పలు రక్తదాన శిబిరాలు, అలాగే వార్త దినపత్రిక యాజమాన్యంతో కలిసి కంటి వ్యాధులకు సంబంధించిన ఐ క్యాంపులు ఏర్పాటు చేయడం జరిగింది, స్ఫూర్తి యూత్ సభ్యులతో ప్రతి ఒక్కరు జాతీయభావం కలిగి ఉండాలని వారి సహకారంతో ఇంకా అనేక సేవ కార్యక్రమాలు చేయడం జరిగింది 2009లో ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడుతూ జర్నలిస్టుగా 2013 లో సైతం ఢిల్లీలో తెలంగాణ ఉద్యమకారుడుగా జర్నలిస్టుగా పోరాడారు, జర్నలిస్టు సమస్యలపై నిత్యం పోరాడుతూ వారి అభివృద్ధి కోసం ప్రజా ప్రతినిధుల దృష్టికి తెచ్చి , వారి ద్వారా సమస్యలు పరిష్కరించారు, 2005లో నుండి 2009 తెలంగాణ జర్నలిస్టు యూనియన్ లో ఎలక్ట్రానిక్ మీడియా ఉమ్మడి ఇబ్రహీంపట్నం( ఇప్పటి మహేశ్వరం నియోజకవర్గం) కూడా నియోజవర్గ ఇన్చార్జిగా కొనసాగి, తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం ఏర్పాటు కావడంతో తెలంగాణ ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ తెలంగాణ ఆవిర్భావం అనంతరం తెలంగాణ యూనియన్ అఫ్ వర్కింగ్ జర్నలిస్ట్(%ஂ%-143) సంఘం నియోజవర్గ ప్రధాన కార్యదర్శిగా, ప్రస్తుతం అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు, గతంలో నెహ్రూ యువ కేంద్ర ఇబ్రహీంపట్నం మహేశ్వరం ప్రాంతాలకు వాలంటరీగా పని చేశారు, అలాగే ఎన్ఎస్ఎస్ క్యాంప్ ఇన్చార్జిగా వరంగల్ జిల్లాలో పని చేశారు, అలాగే ప్రజా సమస్యలపై జర్నలిస్ట్ గా పని చేస్తూ టివి5 ద్వారా పలు కథనాలు ప్రసారం చేసి, అధికారుల ద్వారా సమస్య పరిష్కరించడంలో వారధిగా కొనసాగుతున్నారు, నాటి తెలంగాణ ఉద్యమ కాలంలో ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ఆందోళన కార్యక్రమాలు, జర్నలిస్టులకు ఇంట్లో స్థలాలు, కరోనా కష్టకాలంలో జర్నలిస్టులకు చేయూతనిస్తూ, తన మిత్రుల ద్వారా,వివిధ రాజకీయ పక్షాల ద్వారా జర్నలిస్టుల కుటుంబాలకు ఆర్థిక సహాయం, నిత్యవసర వస్తువులు పంపిణీ, వైద్య సహాయం అందించడంలో కీలక పాత్ర పోషించారు, అలాగే దైనందిక కార్యక్రమాల్లో భాగంగా రాష్ట్రీయ స్వయంసేవక్ కార్యకర్తగా పలు దేవాలయాల్లో సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించడం జరిగింది,ఈ అవార్డు రావడం పట్ల పలువురు బీసీ నాయకులు, జర్నలిస్ట్ సంఘాల నాయకులు, సీనియర్ జర్నలిస్టులు, హర్షం వ్యక్తం చేశారు, శంషాబాద్ విమానాశ్రయంలో, ఇబ్రహీంపట్నం లో స్వాగతం పలికి వివిధ యువజన సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బాణసంచా పేల్చి, స్వీట్లు పంపిణీ చేశారు.

# సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్




మన సాక్షి గొంతుక గోదావరిఖని గోదావరిఖని లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా అభ్యర్థులు తమ సత్తా చాటి ప్రజల సమస్యల పరిష్కారమే ఎజెండాగా పనిచేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు.పాలక పార్టీలు డబ్బు ,కులం ,మతం ప్రాధిపదికన ఎన్నికలలో పోటీ చేయాలని చూస్తున్నాయని వాటిని ఎదుర్కోవాలంటే ప్రజల సమస్యలే ప్రధానంగా ఎంచుకొని మాస్ లైన్ ముందుకు వెళ్లాలని కోరారు .పార్టీ ప్రతిష్టను కాపాడుతూ పార్టీ ఔన్నత్యాన్ని రక్షించుకోవాల్సిన అవసరం కార్యకర్తలపై ఉందన్నారు .పదవులపై వ్యామోహం కాకుండా ప్రజలకు సేవ చేయాలని లక్ష్యంతో ముందుకు వెళితే ప్రజల మద్దతు ఉంటుందన్నారు .ఎన్నికల్లో ప్రధానంగా ప్రజల సమస్యలను ఎజెండాగా పేర్కొంటూ ముందుగా వెళ్లాలని కోరారు .రానున్న ఎన్నికల్లో మాస్ లైన్ ప్రధాన పాత్ర పోషించాలని జూపాక శ్రీనివాస్ కోరారు గ్రామపంచాయతీలకి పాలక పార్టీలు నిధులు విధులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేయడం వలన గ్రామ ప్రజలు అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.స్థానిక సంస్థలకు సకాలంలో ఎన్నికలు నిర్వహించకపోవడం వలన ప్రజా పరిపాలన మందగించిందన్నారు .ఫలితంగా గ్రామీణ ప్రజలు అనేక అవస్థలు గురయ్యారని తెలిపారు .గత పాలకుల నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా రేవంత్ రెడ్డిని గెలిపిస్తే అతను సైతం ప్రజా సంక్షేమాన్ని విస్మరించారని దుయ్యబట్టారు .కులం మతం వర్గం డబ్బు వ్యామోహాలకు దూరంగా మాస్ లైన్ కార్యకర్తలు స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసి ప్రజల మద్దతును కూడగట్టుకోవాలని కోరారు .పార్టీ పటిష్టతకు భంగం కలిగించకుండా నీతి నిజాయితీగా ప్రజల్లో నిలబడాలని తెలిపారు .మాస్ లైన్ పార్టీ కార్యకర్తలను గెలిపించాలని జూపాక శ్రీనివాస్ అన్నారు అంతర్గాం మండలంలో మాస్ లైన్ ప్రజాపంథా కు ప్రత్యేక స్థానం ఉందని అన్నారు ప్రజా సమస్యలపై ఉద్యమించడంలోమాస్ లైన్ ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉందన్నారు .రిజర్వేషన్లు ఏ విధంగా ఉన్నప్పటికీ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు రాష్ట్రంలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలుకు వ్యతిరేకంగా ఉన్న బీజేపీని గద్దె దింపాలిబీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు జీవోతో పాటు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ మీద ఈ రోజు హైకోర్టు స్టే విధించడంతో, రిజర్వేషన్ల అమలు, స్థానిక సంస్థల ఎన్నికలు నిలిచిపోయాయి. దీనికి ప్రధాన కారణం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమే. ఇప్పటికైనా రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు, మంత్రులు నైతిక బాధ్యత వహించి, వారి పదవులకు రాజీనామా చేయాలని సిపిఐ ఎం.మాస్ లైన్ ప్రజాపంథా డిమాండ్ చేస్తున్నది. సామాజిక న్యాయం కోరే శక్తులు, ప్రజాస్వామికవాదులంతా కేంద్ర ప్రభుత్వాన్ని గద్దెదింపేందుకు పోరాటాలకు సన్నద్ధం కావాలని విజ్ఞప్తి చేస్తున్నది. 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం న్యాయబద్ధమైన చర్యలన్నీ తీసుకోవాలని డిమాండ్ చేసారు ఈ సమావేశంలో సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ సహాయ కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణ రెడ్డి పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్, అంతర్గాం మండల కార్యదర్శి గుమ్మడి వెంకన్న, జిల్లా కమిటీ సభ్యులు ఆడపు శంకర్ కోడిపుంజుల లక్ష్మి, గొల్లపల్లి చంద్రయ్య, పుల్లూరి నాగభూషణం, ఈసంపల్లి రాజేందర్, పెండ్యాల రమేష్ మార్త రాములు తదితరులు పాల్గొన్నారు



## సౌత్ ఇండియా లెవల్ క్యారమ్స్ పోటీల కి ఆర్థిక సహాయం అందజేసిన పవన్ కుమార్


మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక అక్టోబర్ 12 హైదరాబాద్ నందలూరు అరవపల్లె లో యంగ్ మెన్స్ క్యారమ్స్ ఆధ్వర్యంలో జరిగిన ఓపెన్ టు ఆల్ సౌత్ ఇండియా లెవల్ క్యారమ్స్ పోటీలు ఆదివారం నాడు ప్రారంభించారు పసుపులేటి ట్రస్ట్ చైర్మన్ పసుపులేటి పవన్ కుమార్ 15 వేల రూపాయలు అందజేశారు ఆదివారం నాడు పసుపులేటి పవన్ కుమార్ ఆదేశాల మేరకు ట్రస్ట్ సభ్యులు పాల్గొని క్యారమ్స్ పోటీలు ప్రారంభించారు తదుపరి యంగ్ మెన్స్ క్యారమ్స్ అసోసియేషన్ తరుపున ట్రస్ట్ సభ్యుల కి సన్మానం చేశారు యంగ్ మెన్స్ క్యారమ్స్ అసోసియేషన్ వారు పసుపులేటి ట్రస్ట్ చైర్మన్ పసుపులేటి పసుపులేటి పవన్ కుమార్ కు ధన్యవాదలు తెలియజేశారు తన తండ్రి మాజీ మంత్రి వర్యులు స్వర్గీయ శ్రీ పసుపులేటి బ్రహ్మయ్య ఉన్నప్పుడు సేవా కార్యక్రమాలలో పాల్గొంటూ రాజంపేట నియోజకవర్గంలో చుట్టూ పసుపులేటి ట్రస్ట్ ఆధ్వర్యంలో చాలా సేవా కార్యక్రమాలు నిర్వహించారు తండ్రి వలె తనయుడు కూడా అదే బాటలో నడుస్తాడు అని ఇలాంటి సేవా కార్యక్రమాలు మరి ఎన్నెన్నో చేపట్టాలని మరొక్కసారి పసుపులేటి పవన్ కుమార్ కు ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పసుపులేటి చెంద్రశేఖర్ ఎద్దుల వెంకటేశ్వర్లు జెట్టి గిరిధర్ కొండిపాటి ప్రభాకర్ పాల్గొన్నారు.



## ఈసి శేఖర్ గౌడ్ (మామ)కుకాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వాలి

మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల:ఈసీ శేఖర్ గౌడ్ మామకు కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వాలని అన్నారు. మంచాల మండలం కేంద్రంలో మండలం కాంగ్రెస్ పార్టీ కిసాన్ సె ల్ అధ్యక్షుడుకావాలి బుగ్గ రాములు ముదిరాజ్,సీనియర్ నాయకుడు మాదగోని జంగయ్యగౌడ్,మాట్లడుతూ ఇబ్రహీంపట్నంనియోజకవర్గానికి చెందినఈసీశేఖర్ గౌడ్ (మామ) గత 40 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పదవి ఉన్నా లేకపోయినా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ ప్రజలకుసేవ చేస్తున్న గొప్ప బీసీ నాయకుడు శేఖర్ గౌడ్ మామ అన్నారు.అలాంటి నాయకుడిని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సరైన గుర్తింపు ఇవ్వకపోవడంతో కింది స్థాయి నాయకులు ఆందోళన చెందుతున్నారు.ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోఒక బీసీ నేతగా మంచి పట్టున్న ఈసీ శేఖర్ గౌడ్మామకేపార్టీలోగానినామినేటెడ్,పదవుల్లోచోటుదక్కలేదు.రాబోయేరోజుల్లోకాంగ్రెస్,పార్టీల ోమన పరిస్థితి ఏమిటి అని కిందిస్థాయి నాయకులు అనుకుంటున్నారు.ఇబ్రహీంపట్నంనియోజకవర్గంలోమొదటినుండికాంగ్రెస్,పార్టీలోఅన్యాయం జరుగుతుందిఅన్నారు.ఇబ్రహీంపట్నంనియోజకవర్గంలోకాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగాఎవ్వరూ పోటీలో ఉన్నఈసీ శేఖర్ గౌడ్ మామ కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసంకృషిచేశాడని అన్నారు. ఇప్పటివరకు శేఖర్ మామకు న్యాయం జరగలేదు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంఏర్పాటుకానేనాకు నామినేటెడ్ పదవి కావాలని పార్టీ పెద్దలను కలిసివిన్నవించుకున్నాడు .ఎన్నిప్రయత్నాలు చేసినా ఫలితంలేకుండా,పోయిందని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీఅధిష్టానం స్పందించి ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ లో ఒక బీసీ నాయకుడిగా మంచి పట్టున్న ఈసీ శేఖర్ గౌడ్ మామకు రంగారెడ్డిజిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వాలని మీడియాద్వారా పార్టీ అధిష్టానాన్ని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో ఆరుట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దండు జైపాల్ రెడ్డి ,మంచాల మండలం వైయస్సార్ యువసేన నాయకుడు లొంగరి యాదగిరి ,మెగావత్ జానీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లూరు ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయానికి ధూప దీప నైవేద్యం మంజూరు జవ్వాజి



GOVERNMENT OF TELANGANA
ABSTRACT

Revenue (Endowments) Department – Extension of Dhoopa Deepa Naivedyam Scheme to the eligible temples in the State - Orders – Issued.

REVENUE (ENDOWMENTS.I) DEPARTMENT

G.O.Rt.No.527 — Dated:27.09.2025.
Read the following:

1) Govt., Memo.No.31321/Endts.I/2024-1, Dated:05-03-2025
2) From the Commissioner (FAC), Endowments Department, Telangana, Hyderabad Letter Lr.No.F3/16409/2024, Dated: 6.1.2025 & 18.08.2025.

*******

ORDER:

In view of the orders issued in the Memo 1st read above, and the list of eligible temples furnished by the Commissioner of Endowments Department in the letter 2nd read above, Government after careful examination, hereby extend Dhoopa Deepa Naivedyam Scheme to the following temple:

| Name of the applicant | Name of Temple |
| --- | --- |
| Rayaprolu Krishna Prasad Sharma , S/o Narasimha Murthi | Sri Prasana Anjaneya Swamy Temple, Illuru Village, Madhira Mandal, Khammam District |

2. The Commissioner of Endowments Department shall take further necessary action, accordingly.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

SHAILAJA RAMAIYER
PRINCIPAL SECRETARY TO GOVERNMENT

To
The Commissioner, Endowments Department, Telangana, Hyderabad.
Copy to:
The PS to Hon'ble Minister, Endowments.
The PS to Principal Secretary to Government, Revenue (Endowments) Department.
Sf/Scs.

// FORWARDED :: BY ORDER //

SECTION OFFICER

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్మధిర మండలం ఇల్లూరు గ్రామంలో ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో అర్చన చేయుచున్న పూజారికి ధూప దీప నైవేద్యం కింద నెలవారీ జీతం ఇచ్చుటకు మంజూరు చేయించిన మాజీ కేంద్ర మంత్రివర్యులు రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుక చౌదరికి మరియు తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి కొండా సురేఖకి జవ్వాజి ఆనందరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన దేవాలయ అర్చకుడు రాయపోలు కృష్ణ ప్రసాద్ శర్మ .